# ప్రార్థన వేదం

గురజాడ అప్పారావు

పాడకోయ్ కవీ! కాంగ్రెస్ ఒక
భజనసమాజం మాత్రమే అనీ!
ప్రతినిధులంతా నిద్రపోయినా
భవనం క్రిక్కిరిసిన సత్రమే సుమీ!

కాంగ్రెస్ నిత్యం, కాంగ్రెస్ సత్యం!
స్వపరిపాలనం కాంగ్రెస్ గమ్యం!
ఆత్మ అనే దీపం వెలిగేందుకు
ఆదర్శమనే తైలం ముఖ్యం!

కాంగ్రెస్ యుద్ధం-రూల్సు ప్రకారం
కాగితాలతో! నామకార్థకం!
అడపాదడపా అంతఃకలహం!
అయితే బిల్‌కుల్ అహింసాత్మకం!

మితవాదులు నేర్పే గుణపాఠం
ఏయే యెండల కా యా గొడుగులు!
కాదని బరిదిగి తిరగ బడేవో
ద్వీపాంతరమే! లేదిక తిరుగుడు!

కావున జోరుగ కంఠశోషగా
ఉపన్యసిస్తూ నుంచుందాం!
అస్తమానమూ లాభం చూడక
రాజభక్తితో పొంచుందాం!

(1908 మద్రాసు కాంగ్రెస్ మీద గురజాడ అప్పారావుగారు ఇంగ్లీషులో
వ్రాసిన పేరడీకి శ్రీ శ్రీ అనువాదం.)